ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -51 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం 2 జూన్ 2025

# పారదర్శకంగా రేషన్ పంపిణీ..!

## దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ పునఃప్రారంభం

### ఎక్కడ్నుంచైనా రేషన్

- 1 నుంచి 15 వరకు నిత్యావసరాలు పంపిణీ
- వృద్ధులు,వికలాంగులకు ఇంటివద్దే సరఫరా
- బియ్యం అక్రమ రవాణా చేస్తేపీడి యాక్ట్
- నౌకాశ్రయాల్లో ప్రత్యేక పోలీస్, రెవెన్యూ నిఘా
- పిఠాపురంలో మంత్రి నాదెండ్ల మనోహర్



**పిఠాపురం,జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-**
ఇకముందు రాష్ట్రంలోఎక్కడ్నుంచైనా తమ కార్డుపై రేషన్ సరుకులను తీసుకు నే వెసులుబాటు కల్పించినట్లు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దుకాణాల ద్వారా పంపిణీ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పునరు ద్ధరించారు. ఈ పథకాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో మంత్రి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, వికలాంగులు, 65 ఏళ్ళు పైబడ్డ వృద్ధులకు మాత్రం రేషన్ డీలరే ఇంటికెళ్ళి సరుకులు అందిస్తారన్నారు. ఇకముందు ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు. మిగతాది 2లో...

# రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు

## 40 విమానాలు ధ్వంసం ..సైబీరియా హిట్



**కీవ్ జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-:**
రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్లు ఆదివారం భీకర దాడికి దిగాయి. కనీసం 40 విమానాలు ధ్వంసం అయ్యాయి. అదును చూసుకుని , అత్యంత వ్యూహాత్మకంగా రష్యాపై ఉక్రెయిన్ ఎదురుదాడి జరిపింది. ఎయిర్‌బేస్‌పై మారుమూల ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైమానిక దాడి జరిపిందని ఇరుకుస్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని శ్రిద్ని గ్రామం శివార్లలో సైనిక స్థావరం ఉంది.
మిగతాది 2లో...




## సొసైటీ సభ్యులను ప్రభుత్వం తొలగించలేదు

నామినేటెడ్ సభ్యుల పదవీ కాలం ముగియకముందే రాజీనామా చేయాలని కోరడం, పదవుల నుంచి తొలగించడాన్ని ఆక్షేపించిన హైకోర్టు

సొసైటీ బై లా నిబంధనలు అనుమతిస్తున్న సందర్భంలో మాత్రమే నామినేటెడ్ సభ్యులను పదవుల నుంచి తొలగించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంటుందని స్పష్టం చేసిన హైకోర్టు

సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసిన హైకోర్టు

2లో

# సంక్షేమంపై కసరత్తు



## సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష

- జూన్ 5న రాష్ట్ర కేబినెట్ భేటీకి నిర్ణయం
- రాజీవ్ యువ వికాసంపై కేబినెట్‌లో ఫైనల్ డెసిషన్
- ఉద్యోగుల సమస్యలపైనా మంత్రివర్గంలోనే చర్చ
- ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉత్తమ్‌కు సీఎం ప్రశంస

**హైదరాబాద్ జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-**
రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆయన వివిధ శాఖల పనితీరును, ప్రభుత్వ పథకాల అమలును సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలోనే, జూన్ 5వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కేబినెట్ భేటీలో పలు ముఖ్యమైన అంశాలు చర్చకు రానున్నాయి.నేటి సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) పాల్గొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతి, రెవెన్యూ సదస్సుల నిర్వహణ, రానున్న పంటల సీజన్‌కు సంబంధించి వ్యవసాయ సాగు సన్నద్ధత వంటి అంశాలపై ముఖ్యమంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక విషయంలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
మిగతాది 2లో...




2లో

## అన్ని పేపర్లు ఉచితంగా రీవెరిఫికేషన్ చేయాలి

పదో తరగతి రీకౌంటింగ్‌పై జగన్, లోకేశ్ వాదనలు హాస్యాస్పదమన్న షర్మిల

వైసీపీ హయాంలో రీకౌంటింగ్‌లో 20% మందికి అదనపు మార్కులు

కూటమి ప్రభుత్వంలో 30 వేల దరఖాస్తులకు 11 వేల మందికి ఫస్ట్ క్లాస్

ఇది ప్రభుత్వాల వైఫల్యమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్

# నేటి నుంచి రాష్ట్రమంతా స్లాట్ బుకింగ్..

"స్లాట్" తో పెరిగిన రిజిస్ట్రేషన్లు..

రిజిస్ట్రేషన్ సేవల్లో ఎఐతో వాట్సప్ చాట్‌బాట్ మేధా..

రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**హైదరాబాద్ జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-**
రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తోపాటు కృత్రిమ మేధ ( ఎఐ) సేవలను ఉపయోగించుకొని ప్రజలకు మరింత సులువైన సమర్థవంతమైన సేవలను అందించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.రాష్ట్ర వ్యాప్తంగా 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను ఇప్పటివరకు ప్రయోగాత్మకంగామిగతాది 2లో...



# శర్మిష్ట అరెస్ట్‌పై పవన్ తీవ్ర ఆగ్రహం..

## 'ఐ స్టాండ్ విత్ శర్మిష్ట' అంటూ హ్యాష్ ట్యాగ్



**హైదరాబాద్ జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-**
'శర్మిష్ట పనోలి' ఈ పేరు ఇప్పుడు భారతదేశ వ్యాప్తంగానే కాదు, యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న పేరు. 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని అయిన శర్మిష్ట అరెస్ట్‌పై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. శర్మిష్ట అరెస్ట్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'ఐ స్టాండ్ విత్ శర్మిష్ట', 'ఈక్వల్ జస్టిస్' అనే హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఈ అరెస్ట్ ఇప్పుడు తెలుగు ప్రజల్లోనూ హాట్ టాపిక్‌గా మారిపోయింది.మిగతా 2లో...

# రేషన్ డోర్ డెలివరీ రద్దుతో పేదలకు మళ్లీ కష్టాలు

## ఇంటికే సేవలపై చంద్రబాబుకు కక్ష ఎందుకని జగన్ ప్రశ్న

దాదాపు 20 వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉపాధికి గండి

రేషన్ సిబ్బందిని స్మగ్లర్లు అనడం దారుణమన్న మాజీ సీఎం

వాలంటీర్లతో పాటు 3 లక్షల మంది ఉద్యోగాలు తీశారని ఆరోపణ



**అమరావతి జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-**
వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇంటికే అందుతున్న సేవలపై చంద్రబాబు కక్ష సాధిస్తున్నారని, ముఖ్యంగామిగతాది 2లో...

# కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత -మొత్తం 7,597 మంది అభ్యర్థులకు గాను 6,947 మంది అభ్యర్థులు హాజరు.**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 1)** ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 వ తేది ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు కర్నూలు లో 16 పరీక్షా కేంద్రాలలో మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూలు జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల , జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల , బృందావన ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల , కెవి సుబ్బారెడ్డి కళాశాల , ది అథీనా స్కూల్ , మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్సియల్ స్కూల్ , శంకరాస్ డిగ్రీ కళాశాలలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...కర్నూలులో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 7,597 మంది అభ్యర్థులకు గాను 6,947 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాస్తున్నారన్నారు. రాత పరీక్ష ప్రశాంత వాతవారణంలో కొనసాగిందన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,డిఎస్పీలు శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, హేమలత,సిఐలు , ఎస్సైలు ఉన్నారు.

# రోజు కార్యక్రమాల్లో సైకిల్ వాడకం అలవాటు చేసుకోవాలి

## - డా వేణుగోపాల్, సెట్కూరు సీఈఓ









**కర్నూ లు ప్రతినిధి జూన్ 0 1(రిపబ్లిక్ న్యూస్)** జిల్లా యువజన సర్వీసుల శాఖ-సెట్కూరు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ %డ% స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ సంయుక ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం ను పురస్కరించుకొని స్థానిక అవుట్ డోర్ స్టేడియం నుండి సైకిల్ ర్యాలీ ని సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభిచారు. ఈ ర్యాలీ ని ఐదు రహదారుల కూడలి, రాజ్ విహార్, జిల్లా పరిషద్, పాత కంట్రోల్ రూమ్ మీదుగా వెళ్లి తిరిగి అవుట్ డోర్ స్టేడియం వరకు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవంను 2018 నుంచి జరుపడం జరుగుతున్నదని . ప్రపంచ సైకిల్ దినోత్సవం ను ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని కానీ ఫిట్ ఇండియా మిషన్ ఈ సందర్భాన్ని జూన్ 1, 2025న (ఆదివారం) సైకిల్‌తో ఆదివారాలు అనే ప్రత్యేక కార్యక్రమం తో జరుపుకోవాలని ప్రతిపాదించిందని కావున ఈరోజు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరానికి గాను థీమ్ గా **Cycling for a Sustainable Future** (స్థిరమైన భవిష్యత్తు కొరకు సైక్లింగ్) పేర్కొన్నారని సైకిళ్ల పాత్రను ఈ థీమ్ తెలుపుతుందని తెలిపారు. ఈ సైకిల్ వాడకం వలన ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, పర్యావరణ కాలుష్యం ఏర్పడదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తమ రోజు కార్యక్రమాల్లో సైకిల్ వాడకం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ అధికారి శ్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా 25 వారాల పాటు సైక్లింగ్ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వాల పరంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ స్వచ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర జిల్లా యువజన అధికారి రాహుల్ రెడ్డి, బి.క్యాంపు వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ స్వామి నాయక్, ఫిసికల్ డైరెక్టర్ పద్మావతి, రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్, హ్యాండ్ బాల్ సంఘం జిల్లా కార్యదర్శి రుద్రా రెడ్డి, అథ్లెటిక్ కోచ్ కాశీ రావు, టైక్వండో కోచ్ కార్తికేయన్, క్రీడా శిక్షకులు, క్రీడా కారులు, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు మొదలగు పాల్గొన్నారు.

# పాత విధానంలో రేషన్ పంపిణీని ప్రారంభించిన ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి




**మంత్రాలయం జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో ఈరోజు మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి , బిజెపి ఇంచార్జ్ ఎన్.విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న, కోసిగి ఏమార్వో రుద్రాగౌడ్కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి రేషన్ పంపిణీ కార్యక్రమ%శీ% నియోజకవర్గ పరిధిలో సుంకేశ్వరి షాప్ నెం :-20,కోసిగిటౌన్ లోని బసలదొడ్డి ఈరన్న: షాప్ నెం:-40 3వార్డు,కప్పయ్య షాప్ నెం:-1 1వ వార్డు,పెద్దకడుబుర్ లో రామాంజులు షాప్ నెం :-30 లోగల కొత్త రేషన్ షాప్ లను ప్రారంభించారు.అనంతరం టీడీపీ ఇంచార్జ్ గారు వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించి వారు మాట్లాడుతు గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600 కోట్ల దోపిడీకి తెర లేపారు.రేషన్ బియ్యం అందక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయి.అందుకే పాత విధానాన్ని మళ్లీ తీసుకొచ్చాం.నెలలో 15 రోజులపాటు 2 పూటలా రేషన్ పంపిణీ ఉంటుంది.దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్ ఇస్తారు.ఎవరికీ తెలియని సమయంలో ఆ వాహనాలు వచ్చి వెళ్లేవి..దీని ద్వారా ప్రతినెల రేషన్ తీసుకోకుండా సామాన్యులు ఇబ్బందులు పడ్డారు.ఈ వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టేందుకు..ఇకపై రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు అందిస్తాం.నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా రేషన్ సక్రమంగా అందించకపోతే చర్యలు తప్పవు..ఎవరైనా రేషన్ ఇవ్వకుండా పదేపదే తిప్పుకున్నా, తూకాల్లో మోసాలకు పాల్పడినా చర్యలు తప్పవు..రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు.ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ ప్రభుత్వంలో అక్రమాలకు, అవినీతికి తావులేదంటూ టీడీపీ ఇంచార్జ్ టిడిపి ఇంచార్జ్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు మండలాల కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేపు నాగబాబు చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కులు అందజేత..

**ఎన్టీఆర్ జిల్లా మరియు కృష్ణా జిల్లా ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)**




ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు సోమవారం మంగళగిరిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించే కార్యక్రమంలో సంతాపం తెలియజేస్తూ, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కులను అందజేస్తారు. 101 మంది కుటుంబాలకుగానూ ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 5.05 కోట్ల రూపాయలు చెక్కుల రూపంలో అందజేయనున్నారు.

# కొత్త జంటను ఆశీర్వదించిన

## బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప కుటుంబ సభ్యులు



**కుప్పం ప్రతినిధి( రిపబ్లిక్ న్యూస్) జూన్ 1:** బాబు నగర్ కుప్పం వివాహ వేడుకకు హాజరైనటువంటి బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో బహుజనసేన నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# ఘనంగా ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన వేడుకలు




**కర్నూలు ప్రతినిధి జూన్ 01(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి...తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు కేకులు కట్ చేసి ఎం.పి కి పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు తెలిపారు... రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో నగరంలోని అశోక్ నగర్ వద్ద ఉన్న పట్టణ నిరాశ్రయుల గృహంలో నిర్వహించిన వేడుకల్లో ఎం.పి నాగరాజు సతీమణి జయసుధ పాల్గొని కేక్ కట్ చేసారు...అనంతరం నిరాశ్రయులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎం.పి నాగరాజు కి దేవుడు మంచి ఆరోగ్యం , దీర్ఘాయుష్షు ఇవ్వాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు .. అంతకు ముందు ఎం.పి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు , పలు ప్రజా సంఘాల నాయుకులు పాల్గొన్నారు .

# శివకుమారయ్య సేవలు మరువలేనివి

## సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ




**కర్నూలు, ప్రతినిధి జూన్ 0 1 (రిపబ్లిక్ న్యూస్)** డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య సేవలు మరువలేనివని సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ తెలిపారు.. సమాచార శాఖ ఉపసంచాలకులు కార్యాలయంలో పదవి విరమణ పొందిన డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య కి సమాచార శాఖ ఉప సంచాలకులు, సిబ్బంది ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు.. ఈ సందర్భంగా ఉప సంచాలకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు.. 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎనలేని సేవలు చేశారన్నారు... ఉద్యోగరీత్యా అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలలో పనిచేసే సుదీర్ఘ సేవలు అందించారన్నారు.. ఆయన క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపసంచాలకులు కోరారు. అనంతరం సిబ్బంది శాలువాలతో ఆయనను సన్మానించారు..కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, లైబ్రేరియన్ నరసింహులు, ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ వీరభద్రుడు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మాల్ ఖేడ్ బాబా దర్గా రాజోళి ఉరుసు మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి పి మురళీ మోహన్ రెడ్డి




**మంత్రాలయం జూన్ 2(రిపబ్లిక్ న్యూస్):-** కర్నాటక రాష్ట్రం రాయచూరు జిల్లా రాజోళి నందు రాజోళి, మాల్ ఖేడ్ దర్గాల పీఠాధిపతి హాజరత్ సయ్యద్ షా ముస్తాఫా ఖాద్రీ గారి అధ్యక్షతన ఆదివారం నాడు హాజరత్ సయ్యద్ షా నేహమతుల్లా ఖాద్రీ గారి 15వ ఉరుసు మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి పి మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా దర్గా యందు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించి, పీఠాధిపతి సయ్యద్ షా ముస్తాఫా ఖాద్రీ ఆశీస్సులు పొందారు.

# ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయ్యాలని ముఖ్యమంత్రిని కల్సిన మాల నేతలు

## :-కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు)




**పాములపాడు జూన్ 1 రిపబ్లిక్ న్యూస్ :-** ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయ్యాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మాలనేతల బృదం విజ్ఞప్తి చేసిందని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనుకోన మండలంలోని, చేయ్యూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మా మాల నేతల బృదం ఎస్సీ వర్గీకరణపై వేసిన ఏక సభ్య కమిటీ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాల సామాజిక వర్గీయులు ఎస్సీ వర్గీకరణ వల్ల నష్టపోతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మాల నేతల బృదం ప్రతినిధులు కలిసి వివరించారు.రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధిత దళిత కుటుంబాలకు అండగా నిలబడేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేసారన్నారు. మాల నేతలు చెబుతున్న మాటలను విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాల సామాజిక వర్గానికి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు ఇస్కాల మేకల.జాన్ బాబు, మాల మహానాడు మండల కార్యదర్శి కలబండి.మోసే, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వ మోసాలపై గళమెత్తుదాం



**-'వెన్నుపోటు దినం పోస్టర్లు ఆవిష్కరణ -జూన్ 4న "వెన్నుపోటు దినం"ను విజయవంతం చేయాలి**

**-వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి**



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్, జూన్ 1 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి ఆదివారం నగరంలోని ఏ%-%7 కన్వెన్షన్‌లో ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, నగర కమిటీలు, అనుబంధ సంఘాల్లోని నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు.. తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నారు. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారని, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు.

వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అరాచకాలు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కూటమి ఏడాది పాలన అరాచకాలతో నిండిపోయిందన్నారు. వ్యవస్థలను హస్తగతం చేసుకుని వైసీపీ శ్రేణులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారి మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరితే.. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి మద్యం దందా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే మద్యం మాఫియా కొనసాగుతోందని తెలిపారు. మద్యం షాపుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని అన్నారు. కూటమి వైఫల్యాలు, దోపిడీని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### సంక్షేమం ఎక్కడ? అభివృద్ధి జాడేది

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో అనంతపురంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించాలని అనంతపురంలో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటున్నారన్నారు.

### జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని పాతూరులో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధీ విగ్రహం, పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు.

### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై గళమెత్తుదామని, జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలు, చైతన్యానికి అనంతపురం మారుపేరు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం'వెన్నుపోటు దినం' ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.

## పాదయాత్రను విజయవంతం చేద్దాం



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం. కళ్యాణదుర్గం. జాన్ 1 :** కంబదూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వైసీపీ నాయకులు ఆదివారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆర్డిటీ సంస్థను పరిరక్షించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరింపజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త తలారీ రంగయ్య ఈ నెల 4 న చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఆర్డిటీ సంస్థకు అండగా మేమున్నామంటూ రంగయ్య చేపడుతున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరు భారీ తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ధి పొందిన బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ పాదయాత్రకు మండలంలోని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు,విద్యార్థి సంఘాలతో కలిసి సంఘీభావం తెలపాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 దశాబ్దాల పాటు ప్రజలకు సేవలందిస్తున్న ఆర్డిటీ సంస్థ పై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఖండించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి, సాయిబాబా ఆలయాల్లో రంగయ్య చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని వైసీపీ నాయకులు పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రాయుడు, పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప,ఎంపీపీ లక్ష్మీదేవమ్మ భీమేష్, వైస్ ఎంపీపీ సోమశేఖర్, నీలి శంకరప్ప, ఎంపీటీసీలు మల్లేష్, కుమార్, కిరణ్, మల్లూరీ వెంకటేశులు, రామస్వామి,గోపి, మల్లికార్జున, కో ఆప్షన్ నెంబర్ ఫయాజ్, మైనార్టీ అధ్యక్షుడు దాదు, జయరాములు ,వంటారెడ్డి పల్లి వెంకటేశులు, భాస్కర్, అండేపల్లి రమేష్ ,రవి ఈడిగ హరీష్, ఎమ్మార్పీఎస్ నగేష్, గంగాధర, శ్రీకాంత్, నరసింహమూర్తి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మురళినాయక్ స్మారక క్రికెట్ విజేత కిషోర్ ఎలెవన్ జట్టు

**-అమిటి అధ్యక్షుడు ఆలమూరు వెంకటశివారెడ్డి**



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం క్రీడలు జూన్ 1:** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో అమిటి క్రికెట్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మురళీనాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో కిషోర్ ఎలెవన్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం వారియర్ కిషోర్ ఏలెవెన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కిషోర్ జట్టు 6 వికెట్లతో గెలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వారియర్స్ జట్టు 15 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి. 155 పరుగులు తీసింది. వారియర్స్ జట్టులో ప్రవీణ్ 18 బంతుల్లో 3 ఫోర్లు 3 సిక్సర్లతో 37 పరుగులు ఖాదర్ వలీ 24 జగన్ 22 పరుగులు చేశారు. కిషోర్ జట్టు బౌలర్లు జై 3 వికెట్లు పొట్టి శీన, బాబ్జాన్ ఓబల రెడ్డి లు ఒక్కొక్కరు 2 వికెట్లు తీశారు.156 పరుగుల లక్ష్యంతో మొదలుపెట్టిన కిషోర్ జట్టు చివర బంతికి విజయం సాధించింది .సూర్య 43 బంతుల్లో 4 ఫోర్లు 6 శిక్షణతో 75 పరుగులు చేశాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సూర్య టోర్నమెంట్ కి ఎన్నికయ్యారు.అనంతరం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది.ఈ టోర్నమెంట్ లో మొత్తం 32 జట్లు పాల్గొన్నాయి.ఫైనల్లో. వారియర్ జట్లు తలబడగా సూర్య జట్లు విజేతగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.నిరుపేద కుటుంబంలో పుట్టి దేశసేవకోసం పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన మురళీనాయక్ పేరుమీద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ మాట్లాడుతూ యువకులు ప్రతి ఒక్కరూ క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అమిటి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలమూరు వెంకటశివారెడ్డి,ఉపాధ్యక్షులుప్రతాప్ ,రాజశేఖరరెడ్డి,శ్రీనివాసులు,వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్,సహాయ కార్యదర్శి అగిలే జనార్ధనరెడ్డి,కోశాధికారి కుమార్,రాము,చరణ్,శ్రీనివాస్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలగా నసనకోట'ఎంజేపీ'

**బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం -పాఠశాల నిర్మాణానికి పది ఎకరాలు భూమి అందజేత**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ**



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం,రాప్తాడు జూన్ 1:** రామగిరి మండలంలో నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ వెల్లడించారు. నసనకోటలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పరిటాల ఎస్.సవితమ్మాతో కలిసి మంత్రి సవిత ఆదివారం సందర్శించారు. ఎంజేపీ స్కూల్ ను పరిశీలించడానికి వచ్చిన మంత్రి సవితకు, ఎమ్మెల్యే పరిటాల ఎస్.సవితమ్మకు విద్యార్థినులు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తరగతి గదులను, విశ్రాంతి గదులను, కంప్యూటర్ ల్యాబ్స్, వంటగది, బాత్రూమ్ లను, మరుగుదొడ్లను పరిశీలించారు. పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో మౌలిక వసతులతో కూడిన ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మించడం పై మంత్రి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి ఎస్.సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో మండలం నసనకోటలోని ఎంజేపీ బాలికల పాఠశాలను పది ఎకరాల్లో నిర్మించారన్నారు. ఈ స్కూల్ నిర్మాణానికి దివంగత టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర పేరు మీద ఎమ్మెల్యే పరిటాల సునీత పది ఎకరాలు భూమి అందజేయడం పై మంత్రి ఎస్.సవితమ్మ సునీతను అభినందించి హర్షం వ్యక్తంచేశారు.

### జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను నిర్మించారని మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. ఇంటర్ విద్యకు కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలు కూడా ఉండడంతో, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోరిక మేరకు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి ఎస్.సవితమ్మ వెల్లడించారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులంతా ఇంటర్ విద్య కూడా ఇక్కడే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### బీసీల ద్రోహి జగన్... బీసీల పక్షపాతి చంద్రబాబు

రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను ఏర్పాటు చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పాటయ్యాయన్నారు. 2014-19 మధ్య అప్పటి తమ ప్రభుత్వం కొత్త గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడంతో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్ అప్పటికే 70..80 శాతం మేర పూర్తయిన శ్రీకాకుళం, మడకశిర, పులివెందుల ఇలా పలు చోట్ల ఎంజేపీ స్కూళ్ల భవన నిర్మాణాలను పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి రాగానే, సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారన్నారు. బీసీల ద్రోహి జగన్ అయితే, బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు అని మంత్రి ఎస్.సవితమ్మ తెలిపారు.

### ఎమ్మెల్యే సునీత పై మంత్రి సవిత ప్రశంసలు

రాప్తాడులో బీసీ బిడ్డల విద్య కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతను మంత్రి ఎస్.సవితమ్మ ప్రశంసించారు. తన భర్త, దివంగత నేత పరిటాల రవీంద్ర పేరు మీద ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి పది ఎకరాలు భూమి అందజేశారన్నారు. కేవలం స్థలం మాత్రమే ఇవ్వడం కాకుండా, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా సొంత నిధులతో తరగతి గదుల్లో ఏసీలు, ఫ్యాన్లు, ఫ్రిజ్ లు, స్టవ్ లు, వంట పాత్రలు లాంటి నిత్యావసరాలు సైతం ఏర్పాటు చేశారని మంత్రి సవితమ్మ కొనియాడారు. అనంతరం విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంపిణీపై నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీ**

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం కలెక్టరేట్ జూన్ 01 :** రేషన్ పంపిణీ పై ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో పాత విధానంలో రేషన్ పంపిణీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ప్రారంభించారు. నగరంలోని 91, 96, 38 చౌక దుకాణాలలో సరుకుల పంపిణీని ప్రారంభించారు. వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి ఎమ్మెల్యే రేషన్ అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజలకు అందించే బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో ఇంటివద్దకే రేషన్ అంటూ 1600 కోట్ల దోపిడీకి తెర లేపారన్నారు. ఎక్కడా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేసిన దాఖలాలు లేవన్నారు. రేషన్ బియ్యం అందక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, అందుకే పాత విధానాన్ని మళ్లీ తీసుకొచ్చామన్నారు. నెలలో 15 రోజులపాటు 2 పూటలా రేషన్ పంపిణీ ఉంటుందని, దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వారికి ఇంటి వద్దే రేషన్ ఇస్తారన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టేందుకు..ఇకపై రేషన్ దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు అందిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా రేషన్ సక్రమంగా అందించకపోతే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా రేషన్ ఇవ్వకుండా పదేపదే తిప్పుకున్నా, తూకాల్లో మోసాలకు పాల్పడినా, రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే ప్రజలు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఈ ప్రభుత్వంలో అక్రమాలకు, అవినీతికి తావులేదన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ చౌక దుకాణాల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి నిత్యావసర సరుకులు యం.డి.యు. వాహనాల ద్వారా పంపిణీ నిలిపివేయబడిందన్నారు. జూన్ 1 నుంచి ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు కార్డుదారులకు నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాల ద్వారా మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 65 సంవత్సరముల పైబడిన వృద్దులకు మరియు వికలాంగులకు ప్రతినెల 1వ తేదినుండి 5వ తేదీ లోపల వారికి కేటాయించిన సరుకులు వారి ఇంటివద్దనే సరఫరా చేయాలన్నారు. ఎవరైనా కార్డుదారులకు నిత్యావసర సరుకులు తీసుకొనే సమయంలో వేలిముద్రలు పడకపోయినట్లు అయితే అటువంటి కార్డుదారులకు వి.ఆర్.ఓ. బయోమెట్రిక్ ద్వారా సరుకులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత సమయములో చౌక దుకాణ డీలర్లు ఉదయం 8.00 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కార్డుదారులకు అందుబాటులో ఉంది సరుకులు ఇవ్వాలన్నారు. జిల్లాలో 6,60,330 తెల్లకార్డులు ఉండగా, కుటుంబసభ్యుల సంఖ్య 20,11, 076 ఉండగా, 11147.560 మెట్రిక్ టన్నులు బియ్యం కేటాయింపు చేయడం జరిగిందని, నెలకు ప్రభుత్వానికి వ్యయము 51,27,87,760 రూపాయలు అవుతుందన్నారు. అన్ని చౌక ధరల దుకాణాలలో %ు= ఎశీసవ వాఝుఅ%లను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటి ద్వారా లబ్ధిదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, దాని ద్వారా ప్రతి ఎఫ్.పి షాపు డీలర్ యొక్క పనితీరును పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ ఇబ్బంది రాకుండా సరుకులు పంపిణీ చేస్తాం

**గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు**

**ప్రజలను ఎండలో నిలబెట్టి సరుకులు పంపిణీ చేశారు**

**ప్రజల బాధలను కూటమి ప్రభుత్వం గుర్తించింది..**

**ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య**





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్1(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ క్రమంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో నందిగామ పట్టణం నెహ్రూ నగర్, నందిగామ మండలం అడవిరావులపాడు మరియు చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామాలలో రేషన్ ద్వారా నిత్యవసర వస్తువులను ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, గ్రామ సర్పంచ్, కూటమి నేతలు మరియు అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు రేషన్ షాపులు పని చేస్తాయని చెప్పారు. ఈ 15 రోజుల్లో అవకాశం ఉన్న సమయాల్లో రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రజలకు కల్పించామని తెలిపారు. అలాగే 65 యేళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు తంగిరాల సౌమ్య గారు వివరించారు. అలాగే లబ్దిదారులు.. ఎక్కడ రేషన్ కార్డు ఉంటే అక్కడికే వెళ్లి నిత్యవసర వస్తువులను తీసుకోనవసరం లేదు. సమీపంలోని రేషన్ షాపుల్లో సైతం వాటిని తీసుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రేషన్ పేరుతో కోట్ల రూపాయిల అవినీతి జరిగిందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల ద్వారానే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావించిందన్నారు. అంతేకాకుండా.. ప్రజలు సైతం ఇదే విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారని, దీంతో కూటమి ప్రభుత్వం ఈ విధానం వైపు మొగ్గు చూపిందన్నారు. ఈ విధానాన్ని జూన్ 1వ తేదీ నుంచి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇక ఈ రేషన్ వద్దనుకునే లబ్ధిదారులకు నగదు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 29,760 రేషన్ డిపోల ద్వారా ఈ పంపిణీ జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తంగిరాల సౌమ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ విధానాన్ని ప్రారంభించిన కంచికచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి బాబు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్1(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ విధానాన్ని పట్టణంలో పలు చౌక ధరల దుకాణాలలో ప్రారంభించారు . ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ బియ్యం పేరుతో బియ్యం వాహనాల కొనుగోలు దగ్గర నుండి అక్రమాలకు పాల్పడిందని పేదలకు అందాల్సిన బియ్యాన్ని విదేశాలకు తరలించి వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. గతంలో బియ్యం వాహనం కోసం ప్రజలు పనులు మానుకుని ఎదురుచూసేవారని వాహనం వచ్చిన రోజు వీధి చివర లైనులో గంటల తరబడి నిలబడి బియ్యం తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ప్రజలు తమకు కుదిరిన సమయంలో చౌక ధరల దుకాణానికి వెళ్ళి సరుకులు తీసుకోవచ్చుని , దివ్యాంగులకు వృద్ధులకు ఇంటికే రేషన్ సరుకులు పంపిణీ చేస్తుంది ఈ కూటమి ప్రభుత్వం అన్నారు.. నెలలో 15 రోజులు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు

## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించిన కూటమి ప్రభుత్వం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 1(రిపబ్లిక్ న్యూస్)** రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ కేంద్రాలను కూటమి నాయకులతో కలిసి ఇంచార్జి తాసిల్దార్ నాగరాజు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య గ్రామ సర్పంచి రామవతు కోటి పలు అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామంలోని 20 వా నెంబరు రేషన్ షాపును ప్రారంభించి రేషన్ కార్డు ఉన్న వారందరికీ బియ్యం అందజేసే ఆదివారం ఉదయం చేపట్టారు రేషన్ షాపుల వద్ద నుండి ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు మీకు కేటాయించిన వస్తువులు సేకరించాలని ప్రజలను కోరారు రేషన్ డీలర్లు ఎటువంటి అవకతవకలు పాల్పడకుండా ప్రజలకు ఇబ్బందులు కలగజేయకుండా ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయాలని డీలర్లను ఆదేశించిన ఇన్చార్జి తాసిల్దార్ నాగరాజు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాస్ కుమార్ కంచికచర్ల వీరులపాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు చైర్మన్ కాపా రాంబాబు జనసేన నాయకులు పసుపులేటి వర కుమార్ తమ్మిశెట్టి లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ గ్రామ రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు డీలర్లు దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వనమాడి కొండబాబు





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 1, (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తోన్న ఫెన్షన్లు ఒక నిదర్శనమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం సందర్భంగా ఒక రోజు ముందుగానే లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్ నగదు అందజేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 15 వ డివిజన్ ఏటిమొగ నందు నిర్వహించిన కార్యక్రమంలో కొండబాబు పాల్గొని లబ్దిదారులకు ఫెన్షన్ల నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తుంద, కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్దిదారులకు ఫెన్షన్లు పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నారని, ఈసారి ఒక రోజు ముందుగానే ఫెన్షన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేవలం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజల మనసులలో కూటమి ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని స్థిరం చేసుకుంటోందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరదాడి శివ, వనమాడి ధర్మారావు, అంగాడి దుర్గారావు, పినపోతు జీవరత్నం, పట్టా ధనలక్ష్మి, ఓలేటి పాండురంగ, కామాడి సుబ్బారావు, కర్రి రాజారావు, సేరు శ్రీను, అప్పారావు, వనమాడి సత్యనారాయణ, నరసింహమూర్తి, బలసాడి శ్రీను, పినపోతు దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ధనలక్ష్మి పదవి విరమణ




**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 1, (రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ నగరపాలక సంస్థలో కమ్యూనిటీ ఆర్గనైజర్ గా ధనలక్ష్మి అందించిన సేవలు ఎనలేనివన్నీ కాకినాడ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కే.టి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశంలో టిపిఆర్ఓ శైలజ అధ్యక్షతన కమిటీ ఆర్గనైజర్ సిహెచ్ ధనలక్ష్మి పదవీ విరమణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదనపు కమిషనర్ టికె సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ ఆర్గనైజర్ గా ధనలక్ష్మి అందించిన సేవలు ఎనలేనివి అని అన్నారు. నిబద్ధతతో, క్రమశిక్షణతో ఆమె అందించిన సేవలు అభినందనీయమని అన్నారు. టిపిఆర్ఓ శైలజ మాట్లాడుతూ కమ్యూనిటీ ఆర్గనైజర్ సిహెచ్ ధనలక్ష్మి తన విధి నిర్వహణలో అందించిన సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలిచే అన్నారు. కుటుంబాన్ని, ఉద్యోగ కర్తవ్యాన్ని రెండు సక్రమంగా నిర్వహించి ఆవిడ జీవితంలో విజయం సాధించారని ఆమె అందించిన సేవలను టీఆర్ఎస్ శైలజ కొనియాడారు. అనంతరం పదవి విరమణ చేసిన కమ్యూనిటీ ఆర్గనైజర్ సిహెచ్ ధనలక్ష్మిని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఓ లు, ఆర్పీలు, సిఎంఎంలు, సూపర్‌ండెంటెంట్ సతీష్, సంబంధిత వార్డ్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025 ప్రీ ఖరీఫ్





**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్1(రిపబ్లిక్ న్యూస్):**వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025 ప్రీ ఖరీఫ్ ప్రీపెయిడ్నెస్లో భాగంగా నాలుగో రోజు నందిగామ డివిజన్లోని కొండూరు మరియు రామిరెడ్డిపల్లి గ్రామాల్లో డాక్టర్ కె ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ కే లక్ష్మీ కళా గారు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ముఖ్యాంశాలు అలాగే మట్టి పరీక్ష, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక యాంత్రికరణ, మిరప పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఉద్యాన అధికారి నీలిమ గారు మాట్లాడుతూ కొత్త రకం ఉద్యాన పంటలను సాగు చేయడంలో రైతులు ఆసక్తి చూపించాలని అలాగే ఉద్యాన పంటలలో ప్రస్తుతం ఉన్న పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఏ ఆర్ నిర్మా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాజప్ప గారు, రామిరెడ్డిపల్లి ఎంపీపీ, సర్పంచ్ అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బంది అశ్విని, రమేష్ మరియు సురేంద్ర పాల్గొన్నారు.

## కొత్త జంటను ఆశీర్వదించిన బహుజన సేన నాయకులు

**రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కుమార్**



**కుప్పం/శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్) జూన్ 1:** శివరాంపురం గ్రామం నుండి రామస్వామి కుమారుడు వివాహ వేడుకకు హాజరైనటువంటి నాయకులు ఈ కార్యక్రమంలో బహుజనసేన నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక




**యన్టీఆర్ జిల్లా నందిగామ, జూన్ 1, (రిపబ్లిక్ న్యూస్)**
1 - 06 - 2025 తేదీన ఆదివారం కాకాని వెంకటరత్నం కళాశాల నందిగామ నందు 1997 - 2000 బీఎస్సీ - ఎంపీసీ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథులుగా ప్రతాపరెడ్డి , స్వామి, శాంతిశ్రీ , సంగయ్య , వాసుదేవరావు , టి . కోటేశ్వరరావు,ఆంజనేయులు , గాంధీ, రజనీకాంత్, సతీష్ , తదితరులు హాజరవడం జరిగింది . 25 వసంతాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా పూర్వ విద్యార్థుల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఆత్మీయ పలకరింపులు ఆహ్లాదకర వాతావరణం లో సంతోషంగా మధుర జ్ఞాపకాలని స్మరించుకుంటూ రోజంతా సంతోషంగా గడపడం జరిగింది . సాయంత్రం నాలుగు గంటలకు కే.వి.ఆర్. కాలేజీ వద్దకు చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడపడం జరిగింది.

## రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ ప్రారంభం చేసిన జనసేన నాయకులు మెల్లంపూడి గోపి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి గారి ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గం అనాసాగరం గ్రామ 20వార్డ్ పరిధిలో రేషన్ దుకాణాల ద్వారా సరకులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జనసేన నాయకులు గోపి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 29,796 చౌక ధరల దుకాణాల ద్వారానే ఎన్డియే కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ ఒకటి నుంచి రేషన్ సరుకులు అందించనుందని తెలియజేసారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు మాత్రమే ఇంటి వద్దకు రేషన్ పంపిణి జరుగుతుందని చెప్పారు. నెలలో తొలి 15 రోజులు సరకులు అందిస్తుందని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఇంటికి దగ్గరిలోని ఏ దుకాణంలోనైనా రేషన్ తీసుకోవచ్చని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతి చౌక ధర దుకాణానికీ అదనంగా పది శాతం బియ్యం సరఫరా ఉదయం 8 నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గం నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ పంపిణి చేస్తుందని ఇది ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డ్ జనసేన నాయకులు రామిరెడ్డి రమేష్, పుప్పాల సాయి, టీడీపీ నాయకులు,నీటి సంఘం అధ్యక్షులు చలమల కృష్ణ, టీడీపీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ,కూటమి నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## డాక్టర్ పి చిరంజీవిని కుమారి మృతి విద్యా సాహిత్య లోకానికి తీరని లోటు

**సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు తాటిపాక మధు**



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 1, (రిపబ్లిక్ న్యూస్)**
: విద్యా సాహిత్య రంగాల్లో విశిష్ట కృషి చేసిన ఐడిఎల్ కళాశాలల అధినేత డాక్టర్ పి చిరంజీవిని కుమారి గారి మృతి సాహిత్య లోకానికి కాకినాడ పట్టణానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలి విద్య సాహిత్య రాజకీయ రంగాలలో సుదీర్ఘకాలం అలుపెరగని యోధురాలు డాక్టర్ పి చిరంజీవిని కుమారి గారు అని ఆయన అన్నారు రాజమండ్రి నగర అభివృద్ధిలో ఆమె సలహాలు కీలకపాత్ర పోషించిందని ఆయన తెలిపారు కాకినాడలో ఆమె కళాశాల ద్వారా చాలామంది ఉన్నత స్థానానికి వెళ్లారని ఆయన అన్నారు ఆమె జీవితాంతం వరకు ఆదర్శంగా నిలిచారని సమాజ సేవకు అంకితమయ్యారని వామపక్ష భావజాలంతో మెలిగారని ఆయన అన్నారు మధు ఆమె మృతికి సీపీఐ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తుందని ఆమె కు ఈ సందర్భంగా నివాళులర్పించారు

ప్రజా రిపబ్లిక్
సోమవారం 2 జూన్ 2025

# న్యాయవాది సుధీర్ కుమార్ కు సత్కారం




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 01 (రిపబ్లిక్ న్యూస్)** అంగరంగ వైభవంగా అవార్డు ప్రధానోత్సవం అయన చేసిన సేవాకు ఎన్టీఆర్ అవార్డు తో న్యాయవాది సుధీర్ కుమార్ కు సత్కారం స్వర్గీయ నందమూరి తారకరామారావు అవార్డు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం కు ప్రధానం చేశారు గౌరవ తెలంగాణ తొలి స్పీకర్ శ్రీ మధుసూదన చారి గారు, గౌరవ తెలంగాణ %దీజ% కమిషన్ మాజీ చైర్మన్ శ్రీ వకుళా భరణం కృష్ణ మోహన్ గారు, మాజీ కేంద్ర మంత్రి శ్రీ సముద్రాల వేణుగోపాల చారి గారు, సంఖ్యా శాస్త్ర నిపుణులు శ్రీ దైవజ్ఞ శర్మ గారు, ప్రముఖ సినీరంగ సినియర్ నటులు శ్రీ మురళీ మోహన్ గారు, సినీ తారలు ఇంద్రజ, మంజుల, సత్య సంగీత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఓంకార్ రాజు గారు, శైలజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు, తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, సేవా ఫౌండేషన్ మరియు సత్య సంగీత ఇంటర్నేషనల్ సంయుకంగా నిర్వహించిన ఈ అవార్డు తో ఇంకా బాధ్యత పెరిగిందని న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం పేర్కొన్నారు

## రేషన్ షాపులను ప్రారంభించిన కూటమి నాయకులు



**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి, జూన్1(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదేండ్ల మనోహర్ గారి సూచనలు మేరకు రాష్ట్ర ప్రజలకు రేషన్ బియ్యం మరియు సరుకుల పంపిణీ కొరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపు లు ప్రారంభంకానున్నాయి అందులో భాగంగా ఈరోజు పెనుగంచిప్రోలు గ్రామంలో రేషన్ షాపులను కూటమి నాయకులు రెవిన్యూ ఆదికారులతో తో రేషన్ షాపులను ప్రారంబించడం జరిగింది ఈ కార్యక్రమం టిడిపి జనసేన బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు..

## పల్లగిరి గ్రామమునందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025 ప్రీ ఖరీఫ్ ప్రిపరెడ్నెస్ నాలుగవ రోజు కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్1(రిపబ్లిక్ న్యూస్)** పల్లగిరి గ్రామమునందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ 2025 ప్రీ ఖరీఫ్ ప్రిపరెడ్నెస్ నాలుగవ రోజు కార్యక్రమం కె వి కె గరికపాడు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కె వి కె పశు సంవర్ధక శాస్త్రవేత్త డాక్టర్ టి జస్వంత్ రెడ్డి, వ్యవసాయ పరిశోధన స్థానం గరికపాడు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కృష్ణంరాజు గారు, ఏ డి ఏ ఐ కె శ్రీనివాస్ గారు, సర్పంచ్ రవి కిరణ రెడ్డి గారు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పచ్చి రొట్టె ఎరువులు వాటి ప్రాముఖ్యత, ముఖ్యమైన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రోన్ వినియోగంపై కృష్ణంరాజు గారు అవగాహన కల్పించారు. పశుపాలక్ క్యాలెండర్ను రైతులకు అందజేశారు. పశువుల్లో వ్యాపించే సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జశ్వంత్ రెడ్డి గారు వివరించారు. ఏ డి ఏ శ్రీనివాస్ గారు రైతులకు అందుబాటులో ఉన్న జాతీయ మరియు రాష్ట్ర పథకాలను వివరించారు.

## సహిత విద్యా సమన్వయ కర్తగా జగ్గుమధు భాధ్యతలు స్వీకరణ





**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 1 జూన్ 2025( రిపబ్లిక్ న్యూస్ ):** చిత్తూరు జిల్లా సమగ్ర శిక్ష కార్యలయం లో,సహిత విద్యా సమన్వయ కర్తగా,ఈ రోజు జగ్గు మధు పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భగా జిల్లా విద్యాశాకాధికారి శ్రీమతి వరలక్ష్మీ గారిని మర్యాద పూర్వంగా కలిశారు. అనంతరం జిల్లా కార్యాలయం లో జగ్గుమధు గారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రకాల దివ్యాంగ పిల్లలకు విద్య, మరియు సౌకర్యాల కల్పనలో పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని,భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అధికారుల సూచనలు, సలహాలతో, అందరి సమన్వయంతో ప్రభుత్వం అందించే ప్రతి సౌకర్యాలను దివ్యాంగ పిల్లలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు సుధాకర్, జగదీష్, మునీర్, ముక్తార్అహ్మద్,ఈశ్వరయ్య,అఫ్జల్,కృష్ణమూర్తి,రవి, నాగభూషణ, మహబూబబాషా, నూరుద్దీన్, గోపి,లక్ష్మీపతి, తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకొని వెళుతున్న శెట్టిపల్లి పంచాయతీ సర్పంచి ఎల్లప్ప





**కుప్పం నియోజకవర్గ( రిపబ్లిక్ న్యూస్ )జూన్ 1** శెట్టిపల్లి పంచాయితీ శెట్టిపల్లి గ్రామంలో వెలగని విద్యుత్ దీపాలు స్థానంలో కొత్తవి మరియు కొన్ని ముమ్మరెత్తులు చేసి వెలిగించడం జరిగినది అలాగే ఆ గ్రామంలో పరిశుద్ధ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి ప్రజలకు సేవ చేయడం అనేది అదృష్టంగా భావించే వాడిలో చూసిన మొదటి వ్యక్తి ఎల్లప్ప నిరంతరం ప్రజాసేవలో పయనిస్తూ ప్రజల కోసమే పరిపాలన చేయగల వ్యక్తి మీరే ఇలా వర్ణించుకుంటూ పోతే చాలానే చెప్పాల్సి వస్తుంది.

# తల్లికి వందనం - ప్రభుత్వ విద్యపై తూటా దెబ్బ

## : బేతాళ సుదర్శనం, సమతా సైనిక్ దళ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. !



**చిత్తూర్ జిల్లా ప్రాతినిధి 1జూన్ 2025( రిపబ్లిక్ న్యూస్ ):** గతంలో 'అమ్మ ఒడి'ను జూన్లో విడుదల చేయడం వల్ల 4 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లిపోవడం గుర్తుంచుకోవాలంటూ . ఇప్పుడు అదే మళ్లీ జరుగుతుందా?అనీ సమతా సైనిక్ దళ్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు బేతల సుదర్శనం రిపబ్లిక్ మీడియా తో తెలిపారు.తల్లికి వందనం పథకం పేరుతో %-% ప్రతి తల్లి కి 15,000 ఇస్తే, వారిని ప్రైవేట్ స్కూల్ లో పిల్లల్ని చేర్పిస్తే సరిపోతుందా? ఇది ప్రభుత్వ పాఠశాలల మూతకు ఆహ్వానం ఇవ్వడం కాదా? అందుకే వాటిని మూడు విడతలలో ఇవ్వండి. ఒకేసారి వద్దు అనీ అన్నారు.అంగన్వాడీ టీచర్లను బురిడీ వేస్తు ప్రైవేట్ స్కూల్స్ తల్లికి వందనం డబ్బులతో 5 ఏళ్ల పిల్లలను చేర్పించాలంటూ ప్రలోభాలు పెట్టుతున్నాయి అన్నారు. CFMS ఖాతాల్లో కేవలం ?15,000–?30,000 సంపాదించే తల్లులకు మాత్రం డబ్బులు ఇవ్వడం లేదు. కానీ పెద్ద భూమి యజమానులకు మాత్రం డబ్బులు అందుతున్నాయి ఇది న్యాయమా? ఓ వైపు ఇంగ్లీష్ మీడియం పేరు మీద మోసం చేస్తూ, ప్రభుత్వ స్కూల్స్ లో ఇప్పటికే ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాస్ రూంలు ఉన్నప్పటికి క ప్రజలను ప్రైవేటు పాఠశాలల వైపు లాగడం ఎంత వరకు సమంజసం? అనీ ప్రశ్నించారు, RTE ద్వారా 25% సీట్లు ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లలకు ఇవ్వాలన్న విధానంతో తమిళనాడులో ప్రభుత్వ స్కూళ్లకు తాళం పడింది. ఇప్పుడు అదే మోడల్ను ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తే పరిస్థితి మరింత దారుణం అవుతుంది. ఇప్పుడు అది కూడా లేదు. ప్రభుత్వ పాఠశాలలు RTC బస్సుల్లా! ఒకసారి ప్రజలు వదిలేసిన తర్వాత, తిరిగి తెచ్చుకోలేని పరిస్థితి ఉన్నప్పుడు కార్పొరేట్ విద్యా వ్యవస్థకు తలవంచే విధంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడమా? లేక వాస్తవంగా సామాజిక న్యాయం కాపాడే ప్రయత్నమా? అనీ అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వానికి తమ సమతా సైనిక్ దళ్ డిమాండ్లని పేర్కొన్నారు : 1). తల్లికి వందనం పథకాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే తల్లులకే పరిమితం చేయాలి. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ప్రైవేట్ విద్య అందిస్తున్నారని అయితే, ఆ కార్డులు రద్దు చేయాలి. 2). ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత పెంచే చర్యలు వేగవంతం చేయాలి. 3). కార్పొరేట్ విద్యా మాఫియాకు ప్రభుత్వ ప్రోత్సాహం నిలిపివేయాలి. మెగా డీఎస్సీ వలన పేద ఉపాధ్యాయులందరికీ అవకాశం లభిస్తుంది. ఇది ప్రభుత్వ విద్య బలోపేతానికి ముఖ్య కారణం అవుతుంది అనీ అన్నారు!

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని, ఉదయం 9.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని, ఉదయం 9.50 గంటలకు గౌరవ వందనం, ఉదయం 9.51 నుంచి 9.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్, ఏసీపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వడుగులు..

## - పాల్గొన్న మిల్లీ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా అబ్దుల్ ఖదీర్..







**నంద్యాల..జూన్ 01(రిపబ్లిక్ న్యూస్)** ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో 150 మంది చిన్నారులకు ఉచిత వడుగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సెల్ రాష్ట అధ్యక్షులు మౌలానా అబ్దుల్ ఖదీర్ నిజామి, నంద్యాల జిల్లా అధ్యక్షులు జిఎం గౌస్, ఉపాధ్యక్షులు ఉస్మాన్ బాషా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిల్లీ కౌన్సిల్ రాష్ట అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ నిజామి మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, 150 మంది చిన్నారులకు ఉచితంగా వడుగులు నిర్వహించడం జరిగిందని, వారికి కావాల్సిన మందులను కూడా ఉచితంగా సరఫరా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ పలు సేవా కార్యక్రమాలు చేస్తుందని, నంద్యాల జిల్లాలో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిఎం గౌస్, డాక్టర్ ఎన్ఎండి ఫయాజ్ లు మాట్లాడుతూ పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల క్యాంపస్ స్కూల్ నందు వడుగుల కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యక్షులు ఉస్మాన్ భాషా మాట్లాడుతూ పేద ముస్లిం సోదరులు ఈ వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులు, చిన్న పిల్లలు ఇంటి వద్దనే ఉంటారని, అటువంటి వారి కోసం ఉచిత వడుగుల కార్యక్రమం నిర్వహించామని, ప్రతి సంవత్సరం ఆలిండియా మిల్లి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. క్యాంపస్ స్కూల్ స్థలమిచ్చిన నిర్వాహకులు ఆరిఫ్, ఖలీల్ కి ధన్యవాదాలు తెలిపారు అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా అబ్దుల్ ఖదీర్ షోయబి నిజామి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎన్ఎండి ఫయాజ్ లను కమిటి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హుసేన్ బాషా, డాక్టర్ అబూ బకర్ సిద్ధిఖీ, జిఎం వసీం, ముషారఫ్, ముషాహిద్, అక్రమ్, ఆసిఫ్, మబాష తదితరులు పాల్గొన్నారు.



# చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరుకుల పంపిణీ..

## గత ప్రభుత్వంలో రేషన్ వ్యాన్లు,టిడ్కో గ్రుహాల రంగులకు,పొలాల గట్లకు రాళ్ళు పాతి 22 వేల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం..- 19వ వార్డు తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ మున్నా భాయ్







**నంద్యాల జూన్..01(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1 నుండి ప్రజల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ చౌక దుకాణాలలో ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజలకు రేషన్ వేసే విధంగా చర్యలు చేపట్టింది ఈ సందర్భంగా నంద్యాలలోని 19వ వార్డు పొన్నాపురంలో తెలుగుదేశం పార్టీ 19 వ వార్డు ఇన్చార్జి మున్నాభాయ్ ఆధ్వర్యంలో ప్రజలకు రేషన్ వస్తువులు అందించడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్నాభాయ్ అక్కడి ప్రజలతో మాట్లాడుతూ వృద్ధులకు దివ్యాంగులకు స్టోర్ వారే ఇంటి వద్దకు సరుకులు అందజేస్తారని ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని ఇక్కడికి రావాల్సిన అవసరం లేదని ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ వేస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా 19వ వార్డు ఇన్చార్జి మున్నాభాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డబ్బులను అనవసరంగా వృధా చేశారని వ్యాన్లు ఇండ్లకు రంగులు వేయించడం పొలాల గట్టున రాళ్ళు పాతుకుంటూ వాటికి లక్షల కోట్లు వృర్థం చేశారని గతంలో టిడ్కో ఇళ్లకు చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి వాటిని పూర్తి చేసిన తర్వాత 22 వేల కోట్ల రూపాయలు కేవలం వాటికి రంగులు వేయించడానికి ఖర్చు చేశారని రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీయడం అనేది సంకేతం అన్నారు. వీటన్నింటికీ ముగింపు పలుకుతూ విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే దిశగా ఈరోజు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ప్రజలు రాత్రి పూట ఇబ్బంది పడి వ్యాన్లు ఒకరోజు వచ్చి మరొక రోజు రాక చాలా ఇబ్బంది పడే వారిని అలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా స్టోర్ డీలర్ వద్దనే 15 రోజులపాటు కంటిన్యూగా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని ఈరోజు ఆ ప్రారంభోత్సవానికి రావడం జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇంచార్జీ మున్న భాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గ రాముడు,15 వ వార్డు టిడిపి నాయకులు డి.నాగేశ్వరరావు, మరియు 19వ వార్డు నాయకులు,టిడిపి కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# కోలీవుడ్ హీరోతో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన నిధి



సౌత్ స్టార్ హీరోల్లో ఒకడిగా శింబు గత కొన్ని దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నాడు. పలు బ్లాక్ బస్టర్ సినిమాలతో ఆడియన్స్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శింబు ఆల్రెడీ 47 సినిమాలు చేశాడు. మరో మూడు సినిమాలు త్వరలోనే ఆడియన్స్ ముందుకు రానున్నాయి. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి మణిరత్నం దర్శకత్వంలో థగ్ లైఫ్ సినిమా చేశాడు. జూన్ 5న థగ్ లైఫ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. థగ్ లైఫ్ లో శింబు చాలా కీలక పాత్రలో నటించినట్టు ఆల్రెడీ రిలీజైన ట్రైలర్ చూస్తుంటే తెలుస్తోంది. యాక్టర్ గా శింబు ఎంత మంచి పెర్ఫార్మర్ అనేది ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అయినప్పటికీ శింబు సినిమాల్లో తన యాక్టింగ్ కంటే తన పర్సనల్ లైఫ్ లో వచ్చే రూమర్ల వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. గత కొన్నాళ్లుగా టాలీవుడ్ హీరోయిన్ తో శింబు రిలేషన్‌లో ఉన్నాడని, త్వరలోనే వారిద్దరూ పెళ్లి చేసుకోనున్నారనే వార్త వినిపిస్తుంది. ఆ టాలీవుడ్ హీరోయిన్ మరెవరో కాదు, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్. గతంలో శింబు తో కలిసి నిధి ఈశ్వరన్ అనే సినిమా చేసింది. ఆ సినిమా షూటింగ్ టైమ్ లోనే వీరిద్దరి మధ్యా ఏర్పడిన స్నేహం ప్రేమగా మారిందని, త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఈ వార్తలపై తాజాగా హరిహర వీరమల్లు ప్రమోషన్స్ లో పాల్గొన్న నిధి అగర్వాల్ స్పందించి వివరణ ఇచ్చింది. సినిమాల్లో నటించే హీరోయిన్ల గురించి చాలా పుకార్లొస్తాయని, మరీ ముఖ్యంగా వారి పర్సనల్ లైఫ్ గురించి అందరూ ఎక్కువగా ఫోకస్ చేస్తారని, ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని, ఇదంతా చాలా కామన్ అని, ఎందుకంటే జనాలు నిజాల కంటే రూమర్లపైనే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారని, అందుకే తాను వాటిని పెద్దగా పట్టించుకోనని, తన గురించి ఎప్పుడూ ఏదో రూమర్ వినిపిస్తూనే ఉంటుందని నిధి తెలిపింది. నిధి మాటలతో తన పెళ్లిపై అందరికీ ఓ క్లారిటీ ఇచ్చేసింది. ప్రస్తుతం నిధి అగర్వాల్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న నిధి, వీరమల్లు పై ఎన్నో ఆశలు పెట్టుకుంది.



# కొడుకు కోసం తిరిగి కలిసిన ఐశ్వర్య- ధనుష్

సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య.. తన భర్త, ప్రముఖ కోలీవుడ్ హీరో ధనుష్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే. తన కుమార్తె- అల్లుడు బ్రేకప్‌ని 74 ఏళ్ల రజనీకాంత్ జీర్ణించుకోలేకపోయారు. వారిద్దరినీ కలిపేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. కానీ చివరకు ఈ జంట విడిపోయి ఎవరి దారిలో వారు ఉన్నారు. అయితే విడిపోయినా కానీ, తమ పిల్లలకు సహ తల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు. ఇప్పుడు గ్రాడ్యుయేట్ అయిన తమ కుమారుడి అఛీవ్ మెంట్ ని సెలబ్రేట్ చేసేందుకు ఐశ్వర్య-ధనుష్ తిరిగి కలిసారు. ఇదిగో ఇక్కడ కుమారుడిని ఎంతో ఆప్యాయంగా కౌగిలించుకుని ఆనందంలో ఉన్న ఈ జంట ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ అరుదైన దృశ్యం హృదయాన్ని టచ్ చేస్తోంది. 18 ఏళ్లు నిండిన తనయుడు చెన్నైలోని అమెరికన్ ఇంటర్నేషనల్ స్కూల్ నుండి పట్టభద్రుడయ్యాడు. ఈ ఆనంద క్షణాన్ని ఐశ్వర్య, ధనుష్ ఎప్పటికీ జీవితంలో మర్చిపోలేరు. ధనుష్ ఇన్‌స్టాలో ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. భార్యాభర్తలు విడిపోయినా, ఇలా కొడుకు కోసం కలిసి రావడం వీక్షకులను ఎమోషన్ కి గురి చేస్తోంది. ధనుష్ నటనా కెరీర్ విషయానికి వస్తే, అతడు తదుపరి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన %-%కుబేర%-%లో కనిపించనున్నారు. అక్కినేని నాగార్జున ఈ చిత్రంలో ఓ కీలక పాత్రను పోషించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. తదుపరి ధనుష్ కి భారీ లైనప్ ఉంది. ఇక ఇటీవల ఐశ్వర్య ధనుష్ దర్శకురాలిగా ప్రయత్నించినా విఫలమైంది. తన కొత్త సినిమా గురించిన అప్ డేట్ రావాల్సి ఉంది.

# కంచె బ్యూటీ ప్రగ్య స్టన్నింగ్ లుక్



టాలీవుడ్, బాలీవుడ్ లో కథానాయికగా ఉనికిని చాటుకునేందుకు చాలా కాలంగా ప్రయత్నిస్తోంది ప్రగ్య జైస్వాల్. నేటితరం (జెన్ జెడ్) కథానాయికల నుంచి పోటీని ఎదుర్కొనేందుకు ఈ భామ నిరంతర సాధన, హార్డ్ వర్క్ ఆసక్తిని కలిగిస్తున్నాయి. జిమ్ లో పర్ఫెక్ట్ గా కసరత్తులు చేస్తూ, యోగా సాధన చేస్తూ పరిశ్రమలో ఫిట్టెస్ట్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో తన ఫాలోవర్స్ కి అలుపన్నదే లేకుండా ఫోటో ట్రీట్ ఇస్తూనే ఉంది.తాజాగా ప్రగ్య షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో గుబులు పెంచుతోంది. ప్రగ్య అందమైన మినీ ఫ్రాక్ లో థై అందాలను ప్రదర్శిస్తూ, రిసార్ట్ పార్టీలో చిల్ చేస్తూ కనిపించింది. బ్లాక్ కలర్ ఫ్రాక్ టాప్ లెస్ అందాలను ఆవిష్కరించడమే గాక, బాటమ్ లో థై సొగసుల్ని ఆవిష్కరిస్తోంది. కొందరు స్నేహితులతో కలిసి ఈ ట్రిప్ ని చాలా ప్రత్యేకంగా మార్చుకుంది ఈ ముంబై బ్యూటీ.ప్రగ్య ధైర్యంగా, అధునాతనంగా, వంద శాతం ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఈ బ్యూటీ పర్సనల్ ఫ్యామిలీ పార్టీలోను స్పెషల్ లుక్ తో కనిపించింది. ప్రస్తుతం అఖండ 2, టైసన్ నాయుడు చిత్రీకరణలో ప్రగ్య బిజీగా ఉంది. ఈ రెండు ప్రాజెక్టులతో తిరిగి టాలీవుడ్ లో బిగ్ కంబ్యాక్ కోసం ప్రయత్నిస్తోంది. ఆట ఇంకా అయిపోలేదు.. ఇప్పుడే మొదలైందని ప్రగ్య నిరూపిస్తుందేమో చూడాలి.

# సూపర్‌స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన 'జటాధర' టీమ్

లెజెండరీ సూపర్‌స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా 'జటాధర' చిత్ర యూనిట్ ఈ ఐకానిక్ నటుడికి నివాళులు అర్పించింది. తెలుగు సినీ ప్రపంచంలో శాశ్వత ప్రభావం చూపించిన శక్తిగా కృష్ణను 'జటాధర' చిత్రయూనిట్ స్మరించుకుంది. 'హ్యాపీ బర్త్‌డే టు ది కింగ్ ఆఫ్ చర్మిష్మా' అంటూ శ్లాఘించింది. ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న 'జటాధర' సినిమా షెడ్యూల్ చిత్రీకరణను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను ప్రారంభించింది. పాన్ ఇండియా మూవీగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'ను తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్నారు. సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్రకృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తున్నారు. అక్షయ్ క్రేజీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా, దివ్యావిజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భవానీ గోస్వామి సూపర్‌వైజింగ్ ప్రొడ్యూసర్‌గా జటాధర సినిమా తెరకెక్కుతోంది.




# శ్రీలీల పెళ్లి పుకార్లకు తెర..



యువ నటి శ్రీలీల త్వరలోనే పెళ్లి చేసుకోబోతోందంటూ కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. శుక్రవారం ఆమె పంచుకున్న కొన్ని ఫోటోలు ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోశాయి. అవన్నీ నిశ్చితార్థ వేడుక ఫోటోలంటూ జరుగుతున్న ప్రచారంపై శ్రీలీల తాజాగా స్పష్టతనిచ్చింది. అవి తన ప్రీ-బర్త్‌డే వేడుకలకు సంబంధించిన చిత్రాలని వెల్లడించింది.

దక్షిణాది సినిమాలతో పాటు బాలీవుడ్‌లోనూ అవకాశాలు అందుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్న శ్రీలీల సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా ఉంటుంది. శుక్రవారం సాయంత్రం ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోల్లో కుటుంబ సభ్యులు ఆమెకు నలుగు పెడుతూ కనిపించారు. దీనికితోడు ఆ ఫోటోలకు 'బిగ్ డే', 'కమింగ్ సూన్' వంటి క్యాప్షన్లు జోడించడంతో శ్రీలీలకు నిశ్చితార్థం జరిగిపోయిందని నెటిజన్లు భావించారు. పెళ్లి వార్తలు నిజమేనని పలువురు కామెంట్లు కూడా పెట్టారు.ఈ ప్రచారం ఊపందుకోవడంతో శ్రీలీల దీనిపై స్పందించింది. తన ఇంట్లో జరిగిన వేడుక గురించి వివరిస్తూ, "నా ప్రీ బర్త్‌డే వేడుకలను ఇంట్లోనే మేము ఈ విధంగా సెలబ్రేట్ చేసుకున్నాం. దీనికి సంబంధించిన ప్లానింగ్ అంతా మా అమ్మ చూసుకున్నారు" అని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలిపింది. దీంతో ఆమె పెళ్లి వార్తలకు ప్రస్తుతానికి తెరపడినట్లయింది.



ప్రీ-బర్త్‌డే వేడుకల్లో శ్రీలీల సంప్రదాయబద్ధంగా చీరకట్టులో మెరిసింది. ఈ కార్యక్రమానికి నటుడు రానా దగ్గుబాటి సతీమణి మిహిక బజాజ్ కూడా హాజరై సందడి చేశారు. కాగా, శ్రీలీల జూన్ 14న తన 24వ పుట్టినరోజును జరుపుకోనుంది. ఈ పుట్టిన రోజుకు ముందు ప్రీ బర్త్ డే వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శ్రీలీల పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.

# మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్



యంగ్ హీరో నరేష్ అగస్త్యఅప్ కమింగ్ మూవీ మేఘాలు చెప్పిన ప్రేమ కథతో అందరినీ ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నా డు. ఈ చిత్రం సునేత్ర ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మిస్తున్నారు. విపిన్ దర్శకత్వం వహించిన కంటెంట్-రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఇది. మేకర్స్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ "ఇది చాలా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. చూసినప్పుడు మంచి ఫీలింగ్ వస్తుంది"అని అన్నారు. నిర్మాత ఉమాదేవి మాట్లాడుతూ "కోయంబత్తూర్‌లో ఒక హిల్ స్టేషన్‌లో ఈ సినిమాని చిత్రీకరించడం జరిగింది. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ జస్టిన్ ప్రభాకర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కళారాధన వేసవి శిక్షణా శిబిరాల ముగింపు ఉత్సవం.

ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ లో సాయంత్రం ఐదు గంటల నుండి.

కళారాధన రజతోత్సవ వేడుకలలో మొదటి కార్యక్రమం

. 24వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం

పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం

శిక్షణ పొందిన బాలబాలికల చేత సాంస్కృతిక ప్రదర్శనలు




కళారాధన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు ఉత్సవ వివరాలు తెలియజేస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ.

**నంద్యాల జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్) :** కళారాధన సాంస్కృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు. కళారాధన, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు 300 మంది బాల బాలికలు, యువతకు వివిధ అంశాలలో 30 మంది కోచ్ లతో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇదే కార్యక్రమంలోనే పదవ తరగతిలో జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరిస్తారు.

ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించడానికి కళాభిమానులందరినీ కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ జి రవికృష్ణలు ఆహ్వానిస్తున్నామన్నారు

# ఆగ్రా లో నిర్వహించిన రాణి అహల్యా బాయి 300వ జయంతి వేడుకల్లో ఎం.పి బస్తిపాటి నాగరాజు



**ఆగ్రా జూన్ 0 1 (రిపబ్లిక్ న్యూస్)** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్ర లో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్.పి సింగ్ బఘేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాణి అహల్యా బాయి హొల్కర్ 300 వ జయంతి వేడుకల్లో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి జగదీష్ దంకర్ , యూ.పి సీ.ఎం యోగి ఆదిత్య నాథ్ , హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ ల తో కలిసి రాణి అహల్యా బాయి చిత్ర పట్టానికి ఆయన పూల మాలలు వేసి నివాళు లర్పించారు...అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ రాణి అహల్య బాయి మహిళా అభ్యుదయవాదిగా దేశం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు..సామాజిక సంక్షేమం, మరియు మానవతా పనులతోపాటు మత పరమైన , విద్య మరియు సాంస్కృతిక పురోగతికి కృషి చేసారన్నారు...ఎన్నో దేవాలయాలతో పాటు ధర్మశాలలను ఆమె నిర్మించారన్నారు..రాణి అహల్యా బాయి జీవితం అందరికి స్ఫూర్తిదయాకమన్నారు...ఈ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకి చెందిన ఎంపీ లు , నాయకులు పాల్గొన్నారు..

# చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ

## 65 సంవత్సరాలు నిండిన వారికి, దివ్యాంగులకు నిత్యావసర సరుకులు  డోర్ డెలివరీ

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్





**కర్నూలు ప్రతినిధి జూన్ 1: (రిపబ్లిక్ న్యూస్)** ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం కార్డు దారులకు చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.ఆదివారం చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ పున:ప్రారంభోత్సవం సందర్భంగా కర్నూలు నగరం ఎన్.ఆర్. పేట రోడ్ నెంబర్ 6 లో ఉన్న పి.సి. పెద్దయ్య చౌక దుకాణాన్ని మంత్రి టి.జి. భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం కార్డుదారులకు రేషన్ ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేసేదని, ఇంటి వద్దకు సరుకులు అందించకుండా వీధి చివరలో వాహనం ఉంచి పంపిణీ చేసేవారని, తద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు..అందులో ఉన్న కష్టాలను కూటమి ప్రభుత్వం 11 నెలలపాటు పరిశీలించి , ప్రజల అభిప్రాయాల సేకరించి సమీక్షించిన అనంతరం కార్డుదారులు సరుకులను రేషన్ షాప్ నుండే పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.

ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు.ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు కార్డుదారులు తమకు ఇష్టమైన సమయంలో వెళ్ళి రేషన్ సరుకులు పొందవచ్చని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పై బడిన వృద్ధులకు నిత్యావసర సరుకులను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందచేయాలన్న ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.. జిల్లాలో ఈ నెల 1వ తేదీ నుండి అన్ని రేషన్ షాపుల లో సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 15 వ తేదీ లోపు ఎప్పుడైనా కార్డు కలిగిన వారు సరుకులు తీసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలియజేశారు .ఈ సందర్భంగా మంత్రి , జిల్లా కలెక్టర్ కార్డుదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. తదుపరి మంత్రి టి.జి.భరత్ తో కలిసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ 65 సంవత్సరాలు నిండిన కార్డుదారుడు కొత్తపేట , ఇంటి నంబర్ : 41- 161 నివాసి జె .రఘునాథరావు ఇంటికి వెళ్ళి ఈ నెల నిత్యావసర సరుకుల ప్యాకెట్ ను వారికి అందజేసి పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్డుదారుడు రఘునాథ రావు మాట్లాడుతూ... నా వయసు 75 సంవత్సరాలు నేను రేషన్ దుకాణంలో క్యూ లో నిల్చుకుని, సరుకులు తీసుకొని, అక్కడ నుండి ఇంటికి తెచ్చుకునే పరిస్థితి నాకు లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పథకం మాలాంటి వృద్ధులయిన వారికి చాలా అనుకూలంగా ఉందని, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మంత్రి ,జిల్లా కలెక్టర్ల తో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్ , తహసిల్దార్ వెంకటలక్ష్మి , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి.




**నంద్యాల జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్) :** గోవదా నిషేధ చట్టాన్ని అమలు చేయాలనే సంకల్పం తో గో అగ్రహా నిరసన దీక్ష ను ఆదివారం నంద్యాల పట్టణం నందు రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది....ఈ కార్యక్రమం రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ జిల్లా అధ్యక్షులు .నవీన్ గౌడ్,జిల్లా,గో రక్షక్ విభాగ్ జిల్లా ప్రముఖ్ .రామ్ చరణ్,జిల్లా ఉపాధ్యక్షులు .శివ,జిల్లా సహా కార్యదర్శి .ప్రతాప్,మండలం అధ్యక్షులు సతీష్,పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ ఆచారి, పట్టణ ఉపాధ్యక్షులు,,నిఖిల్, మరియు BJP జిల్లా జనరల్ సెక్రటరీ మండ్ల గంగాధర్,జిల్లా సెక్రటరీ ప్రసాద్ రాజు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి,మన్యం గోపి,మోహన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈ నెల 2వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ.

### -జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ జూన్ 1 (రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 2వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు.జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# కాపు భవనం నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తాను

## రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు

### బలిజ రాయల్ ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్






**కర్నూలు ప్రతినిధి జూన్ 01 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలో కాపు భవన్ నిర్మాణానికి తన తరపున 1 కోటి రూపాయలు అందజేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని సి.క్యాంపులో ఉన్న టిజివి కళాక్షేత్రంలో కర్నూలు నగర తెలగ, కాపు, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్‌లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. లేపాక్షి నుండి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ భారీగా పరిశ్రమలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఇటీవల బీసీ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు సహకారం అందిస్తానని ప్రకటించానన్నారు. ఇదేవిధంగా కాపు భవన్ నిర్మాణానికి సైతం కోటి రూపాయలు తన తరపున అందిస్తానని పేర్కొన్నారు. ఇంకా అవసరమైతే ప్రభుత్వం తరపున సహకరిస్తామన్నారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తోందన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన నగరంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. హైకోర్టు తరహాలోనే కర్నూల్లో ఏర్పాటుచేయబోయే హైకోర్టు బెంచ్ భవనం ఉంటుందన్నారు. తమ ఎన్డీయే ప్రభుత్వం ఇలాగే కొనసాగితే అభివృద్ధికి ఆటంకం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష్ణ, పత్తి ఓబులయ్య, అనంత నాయుడు, ఆంజనేయులు, చంద్రశేఖర్, విజయభాస్కర్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కార్పొరేటర్ రమణమ్మ, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజిక వికాసం

## ఎస్ కే యూ వైస్ ఛాన్సలర్






**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం రూరల్ జూన్ 1 :** రూరల్ పంచాయితీ పరిధిలో ఉన్న నారాయణపురం పంచాయతీలో జిల్లా ఉద్యోగుల ఈడిగ గౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ భవనంలో ఆదివారం 15వ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ కే యూ వైస్ ఛాన్సలర్ అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ. అత్యంత ప్రతిభ కనబరిచిన ఈడిగ గౌడ్ విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారం అందజేశారు. విద్య తోనే ఏదైనా సాధ్యం అని ఇంటర్మీడియట్ బాల బాలికలకు 60 మంది విద్యార్థులకు నగదు మెమెంటో ,యోగ్యతా పత్రాలు అందజేశారు. అనంతరం ఎంతో ఉన్నత శిఖరాలకు చేరాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ అధ్యక్షులు విశ్వనాథ్, జె.నాగేశ్వర్ రావ్,మనోహర్ ,విజయ్ కుమార్ ,టీచర్ నారాయణస్వామి, గండ్లురి నాగభూషణ్ , ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు మేకల గోపాల్ గౌడ్ ,తుమ్మల నారాయణస్వామి, లాలప్ప , శ్రీరాములు ,సూరిబాబు జగదీష్ ,నాయకుల తో కలిసి ఎస్ కే యూ వైస్ ఛాన్సలర్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం ఈడిగ గౌడ్ నాయకులు బాల బాలికలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com